http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 27 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా

# ఇందిరమ్మ ఇళ్ల పనులు

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు భలే గుడ్ న్యూస్..
- ఇది కదా కావాల్సింది
- పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ
- ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింది 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతులు
- ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం
- ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు



హైదరాబాద్

ఇంటి నిర్మాణ ఖర్చులు పెరగడంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. ఇప్పటికే ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు, వ్యయాన్ని తగ్గించేందుకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తోంది. కూలీల కొరత, పెరిగిన ఖర్చులు, లబ్ధిదారుల ఇబ్బందులు ఉన్న క్రమంలో.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఉపాధి హామీ పథకంతో అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఇళ్ల నిర్మాణానికి 90 రోజులు ఉపాధి పనులుగా గుర్తింపు లభిస్తుంది. రోజుకు రూ.307 చొప్పున కూలీలకు చెల్లింపు జరగనుంది. దీంతో మొత్తం 90 రోజులకు కూలీలకు - మిగతా3లో



## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

- వర్షాలపై సీఎం సమీక్ష
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి
- నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి
- హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలపై సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు - మిగతా3లో




## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి


## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టు

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల

# జీవో విడుదల

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ
- బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు
- 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు





## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

## అరెస్టు చేసుకుంటారా? ఏం చేసుకుంటారో చేస్కోండి




- చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి
- తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు
- హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్ధాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్
- కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది
- రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహాలను తట్టుకుని నిలబడ్డది

హైదరాబాద్

కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎల్ అండ్ టీ సంస్థపై మీడియాతో మాట్లాడిన సందర్భంగా కేటీఆర్ అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుకాల ఓ స్కీమ్ ఉంటది.. దాని వెనుకాల ఓ స్కాం ఉంటుంది. ఇది పక్కా.. ఆయన పేరుకే ముఖ్యమంత్రి కానీ ఆయన దందా బ్లాక్ మెయిల్. ఇవాళ చెప్పింది చిన్న విషయం.. ఇంకో - మిగతా3లో



## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి

# 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

**ఇంటర్నెట్‌డెస్క్:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం" అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

అమెరికా విశ్వవిద్యాలయాలకూ హెచ్-1బీ కష్టాలు..!

ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన



సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇది.



**భారత సైన్యానికి మరింత 'తేజస్సు'**

ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# ట్రంప్‌తో పాక్ ప్రధాని షరీఫ్ రహస్య భేటీ.. ఏం చర్చించారు?


వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. అమెరికా పర్యటనలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అంతర్గతంగా వీరి సమావేశం జరిగింది. ట్రంప్‌తో పాక్ ప్రధాని రహస్యంగా సమావేశమయ్యారు. మీడియాను అనుమతించలేదు. ఈ భేటీకి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు ఏ అంశంపై చర్చించుకున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక, ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ కావడం ఇదే తొలిసారి. వివరాల ప్రకారం.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం.. డొనాల్డ్ ట్రంప్, షహబాజ్ షరీఫ్ మధ్య సమావేశం జరిగిందని తెలుస్తోంది. ఇరువురు నేతలు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ఇరు



దేశాల మధ్య దైపాక్షిక ఒప్పందాలు, ప్రాంతీయ భద్రతపై చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, ఈ సమావేశంలో వారితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా ఉన్నారని సమాచారం. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, ప్రపంచ దేశాలపై ట్రంప్ వరుసగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో పాక్ ప్రధాని.. అమెరికా అధ్యక్షుడిని కలవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. మునీర్ గతంలో జూన్, ఆగస్టు నెలల్లో అమెరికాలో పర్యటించారు. జూన్ పర్యటనలో మునీర్‌కు ట్రంప్ వైట్ హౌస్‌లో విందు ఇచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధిపై చర్చలు జరిగాయని కొన్ని మీడియా కథనాలు తెలిపాయి. ఆ తరువాత అమెరికా.. పాకిస్తాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహాయం చేస్తామని ప్రకటించింది. అలాగే, పాకిస్తాన్‌కు ఖనిజ రంగంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని కూడా అమెరికా అందించింది.

# మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

**ఇంటర్నెట్‌డెస్క్:** గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్‌జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటు చేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలు ఉన్నాయని వారు



వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగిందని జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటో లోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీయూకు భవిష్యత్తే లేదు


బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీకి భవిష్యత్తే లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారని, సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించేవారు ఆర్జేడీలోకి వస్తారని వ్యాఖ్యానించారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జేడీయూ పార్టీ ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారు. ఇక సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించే వారు మా పార్టీలోకి వస్తారు' అని వ్యాఖ్యానించారు. జేడీయూ మాజీ ఎమ్మెల్యే రేణూదేవి కుశ్వాహ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్జేడీలో చేరారు. ఆర్జేడీ కార్యనిర్వాహక అధ్యక్షుడైన తేజస్వి యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. జేడీయూపై, నితీశ్ కుమార్‌పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా నితీశ్ విధానాలతో అసంతృప్తిగా ఉందని తెలిపారు. అందుకే ఆ పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని చెప్పారు.



## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం


భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు




న్యూ ఢిల్లీపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు రష్యాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె పేర్కొన్న విషయం తెలిసిందే. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ఇబ్బంది పడుతున్న న్యూఢిల్లీ.. రష్యా అధినేతతో ప్రధాని మోదీ మాట్లాడినట్లు తెలిపారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. నాటో చీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణకు సంబంధించి నాటో చీఫ్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఆయన చెప్పినట్టుగా మోదీ-పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏవీ జరగలేదు. ఆయన చేసిన ప్రకటన తప్పు. పూర్తిగా నిరాధారమైనవి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. న్యూయార్క్‌లో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె మాట్లాడుతూ.. 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ సుంకాలతో భారత్ కూడా తీవ్ర ఇబ్బంది పడుతోంది. దీంతో రష్యా అధినేతకు ఢిల్లీ నుంచి ఫోన్ వెళ్తోంది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీస్తున్నారు. భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు' అని మార్క్ రుటె వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం




**న్యూఢిల్లీ:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న మూడోవంతు పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1 శాతంగా ఉంది. స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ రిలీజ్ చేసిన చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025 బుక్‌లో ఈ రిపోర్టు ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన సీఎంసీఎస్ఎస్ఓ కార్యక్రమంలో ఈ రిపోర్టును రిలీజ్ చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-21, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మాచ్యురిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియా(ఆక్సిజన్ అందకపోవడం), గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10 శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ(8.6), మణిపూర్(8.3), చత్తీస్‌ఘడ్(7 శాతం) రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16 శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

# అరెస్టు చేసుకుంటారా?
# ఏం చేసుకుంటారో చేస్కోండి

-మొదటిపేజీ తరువాయి

నాలుగైదు రోజుల్లో ఒక పెద్ద విషయం కూడా చెబుతాను. ఇంకో కార్పొరేట్ సంస్థను ఎట్ల బ్లాక్ మెయిల్ చేశాడో అది కూడా చెప్తాను. ఆధారాలతో సహా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు. వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి. మమ్మల్ని అరెస్టు చేసుకుంటారా.. ఏం చేసుకుంటారో చేస్కోండి.. నేను ఏ తప్పు చేయలేదు. ఎంత ధైర్యం ఉంటే.. నేను ఒక మంత్రిగా పదేండ్లు పని చేశాను.. లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమని చెప్పాను. సీఎంను అడిగాను.. ఆయన స్పందించలేదు. ఏసీబీ కేసు ఇద్దరి మీద ఉంది.. మీ కెమెరాల ముందే లైడిటెక్టర్ టెస్ట్ తీసుకుంటా రండి అని చెప్పాను. ఇప్పుడు కూడా అదే ఆఫర్ ఇస్తున్నా.. నేను తప్పు చేయలేదు కాబట్టి నిజాయితీకి ధైర్యం ఎక్కువ.. నేను తప్పు చేయలేదు కాబట్టి నాకు ఆధైర్యం ఉంది. అరెస్టు చేసుకుంటారా..? ఏం చేసుకుంటారో వదిలేయండి. నన్ను అరెస్టు చేస్తే పైశాచిక ఆనందం వస్తుండొచ్చు సీఎం రేవంత్ రెడ్డికి అది కూడా ఒకే. కానీ మేం కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టం.. 4 వేల పెన్షన్.. తులం బంగారం, స్కూటీ ఇవన్నీ ఇచ్చేదాకా కాంగ్రెస్ ను వెంటాడుతూనే ఉంటాం.. నీవెన్ని డైవర్షన్ గేమ్‌లు ఆడినా మేం వదిలిపెట్టం కాంగ్రెస్ పార్టీని అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**ఆ 280 ఎకరాల భూమిపై సీఎం రేవంత్ కన్నుపడింది.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్ మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ఎందుకు అర్థాంతరంగా పోయిందో.. సీఎం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలాన్ని కూడా ఎల్ అండ్ టీ ఎదుర్కొంది. రాష్ట్ర విభజన తర్వాత రైడర్‌షిప్ తగ్గుతదన్న అపోహలను తట్టుకుని నిలబడ్డది. ఒక వైపు మీరు చెబుతున్నారు తెలంగాణ రైజింగ్ అని.. మరి రైజింగ్ ఉంటే ఎల్ అండ్ టీ ఎందుకు పారిపోయే పరిస్థితి వచ్చిందో చెప్పాలి. స్వయంగా ఎల్ అండ్ టీ సంస్థను సీఎం బెదిరిస్తున్నారు నిస్సిగ్గుగా.. ఎల్ అండ్ టీ సీఎఫ్‌వో శంకర్ రామన్‌ను జైల్లో వేస్తా అని చెప్పాడు సీఎం రేవంత్ రెడ్డి. ఫ్రీ బస్సు వల్ల మెట్రోకు నష్టం జరుగుతుంద అని అన్నాడు శంకర్ రామన్. అంతే దానికి జైల్లో వేస్తా అన్నాడు సీఎం. నువ్వేమన్న నియంతవా.. నువ్వేమైనా కిమ్‌వా.. ఇంత అరాచకమా..? నీ ఇష్టమున్నట్టు మాట్లాడుతావా.. అహంకారపూరితంగా మాట్లాడుతావా..? మీ తప్పులు ఎత్తి చూపిస్తే జైల్లే వేస్తావా సమస్యను పరిష్కారించాల్సింది పోయి వార్నింగ్ ఇస్తున్నాడు సీఎం. ఎల్ అండ్ టీ వాళ్లు మాకు చుట్టాలా..? మాకేమన్న వ్యాపార భాగస్వామ్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఎల్ అండ్ టీ మీద పగ ఈరోజుది కాదు.. మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు సెవనెన్త్ బ్లాక్‌లో కుంగాయి. నాడు ఎల్ అండ్ టీ సంస్థను పిలిస్తే ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజల మీద రూపాయి భారం పడకుండా మేం పునర్ నిర్మాణం చేస్తామని ముందుకు వచ్చారు. అది ఆయన కోపం. కాళేశ్వరం కూలేశ్వరం అయిపోయిందని చెప్పి మొత్తుకుంటే లాభం అయితదని అనుకుంటే.. భారం పడకుండా మేం కడుతామంటే మేం చేసిన చిల్లర పంచాయతీ బంద్ అయిపోతదని రేవంత్ రెడ్డి భావించారు. ఆ తర్వాత ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు. ఎల్ అండ్ టీ మీద వరుసగా మేడిగడ్డ నుంచి మెట్రో దాకా వెంటాడుతూ వేధిస్తూ ఉన్నాడు. దాని మీద కక్ష గట్టి వెళ్లిపోయేలా చేసింది రేవంత్ రెడ్డినే. బాంబులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎల్ అండ్ టీ అడ్డం వచ్చిందా..? ఇక్కడి కాంట్రాక్టుల్లో. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ఎల్ అండ్ టీకి క్వాలిఫికేషన్ లేదట.. బాంబులేటి కంపెనీకి ఉందంట.. కక్ష గట్టి ఎల్ అండ్ టీని టెక్నికల్‌గా డిస్ క్వాలిఫై చేసి అవమాన పరిచి నేన్నుంత కాలం పని చేయకూడదని కక్ష కట్టి పంపించారు. వంత పాడకపోయినందుకు, రూ. 250 కోట్లు పెట్టి మేడిగడ్డ రిపేర్ చేస్తామని చెప్పినందుకు చివరకు ఈ రకంగా ఎల్ అండ్ టీని వెళ్లగొట్టిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ సంస్థ వెళ్లిపోవడంతో ఇవాళ 15 వేల కోట్ల రూపాయాలు రాష్ట్ర ప్రజల నెత్తిమీద పడింది. సీఎం బ్లాక్ మెయిల్ రాజకీయాల వల్ల ఇది జరిగింది. మెట్రో నిర్వహణ నిమిత్తం ఎల్ అండ్ టీ సంస్థకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 280 ఎకరాల స్థలం ఇచ్చింది. ఐటీడీఏ ఉద్యోగులకు జీతాల్లేవు కానీ.. ఈ రాష్ట్ర ప్రజల రూ. 15 వేల కోట్ల భారం మోపారు. పలు కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెడుతున్నాయి. ఈ 22 నెలల కాలంలో రూ. 2 లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారు రేవంత్ రెడ్డి అని కాగ్ చెప్పింది. ఎల్ అండ్ టీ వెళ్లిపోవడం వల్ల మరో 15 వేల కోట్ల అప్పు. ఈ అప్పును ఎవరు కడుతారు. ఆర్టీసీ కార్మికులకు. ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు, పదవీ విరమణ ఉద్యోగులకు బెనిఫిట్స్‌కు, ఆరు గ్యారెంటీలకు పైసల్లేవు. కానీ చిల్లర రాజకీయాలకు పైసలు ఖర్చు పెడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్ అండ్ టీ వెళ్లగొట్టడం వెనుకా పెద్ద ఎజెండా ఉంది.. ఎల్ అండ్ టీకి అప్పగించిన 280 ఎకరాల మీద సీఎం కన్ను పడింది. అయితే అమ్ముకోవచ్చు.. లేదా ఇంకెవరికైనా వారికి దగ్గరగా ఉండే సంస్థలకు అమ్ముకోవచ్చు. ఇది సీఎం ఎత్తుగడ. అలాగే కొన్ని మాల్స్ ఉన్నాయి. వాటిని ఎవరెవరికి రాసుకుంటారో.. అడ్డగోలు దోపిడీకి ఎలా తెర తీస్తారో మీరందరూ చూస్తారు. చెప్పేటోళ్లకు లేదు కానీ రాసేటోళ్లకు అయినా ఉండాలి కదా..? పీపీపీ అంటే పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ కదా.. మెట్రోను లీజుకు ఇచ్చింది.. ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు కూడా లీజుకు ఇచ్చిందే. ఇవాళ రేవంత్ రెడ్డి నిర్వాకం 15 వేల కోట్ల అప్పు ప్రజల మీద రుద్దుతుంటే దాన్ని అందంగా రాస్తారు అని కేటీఆర్ మండిపడ్డారు.

**సీఎం రేవంత్ అహంకారం వల్లే ఎల్ అండ్ టీ వెళ్లిపోయింది**

పెట్టుబడులకు స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ నుంచి ఆ సంస్థ వెళ్లిపోయిందంటే అది తెలంగాణ రాష్ట్రానికి మాయని మచ్చ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయాన్ని చాలా బాధ్యతరాహిత్యంగా, ఆలోచనరహితంగా తీసుకుంటే.. అదేదో గొప్ప పని అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ వార్తా పత్రికలు, ప్రసార మధ్యామాలు రాశాయి. తప్పుడు కథనాలు రాసిన పత్రికలకు, ప్రజలకు సమగ్రంగా చెప్పాలని ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. 2014లో మేం బాధ్యత తీసుకున్నప్పుడు మెట్రో పనులు కేవలం 25 శాతం మాత్రమే పనులు అయ్యాయి.. 2008లో వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్‌లో మెట్రో కోసం టెండర్లు పిలిచారు. మెటాస్ సంస్థ వచ్చింది.. చాలా ఆశ్చర్యంగా పత్రికలు రాశాయి. ఈ సంస్థ ఉల్టా ప్రభుత్వానికి పైసలు ఇస్తదని రాశారు. మెట్రో లాభసాటి అని చెప్పడానికి ప్రయత్నించాయి. ఆ సంస్థ వెనక్కిపోయి ఎల్ అండ్ టీ టెండర్ తీసుకుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దదైన పబ్లిక్ ప్రయివేటు పార్టనర్ షిప్ భాగస్వామ్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ పిలిచి ఫైనల్ చేసి ఎల్ అండ్ టీకి అప్పగించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికి పని మెట్రో పనులు 25 శాతం పూర్తయ్యాయి. కేసీఆర్ బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ప్రజా రవాణను మెరుగుపరచాలని, ఐటీ ఉద్యోగులకు మేలు చేయాలనే ఉద్దేశంతో మెట్రోను త్వరితగతిన పూర్తి చేశారు. రాబోయే రోజుల్లో ఐటీ ఉద్యోగులు మూడు రెట్లు పెరుగుతారని, ఉజ్వల నగరంగా పెరుగుతుందని చెప్పి నాడు కేసీఆర్ మొత్తానికి 2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేశాం. ప్రధానిని ఆహ్వానించి నవంబర్ 29న 2017న ప్రారంభించాం అని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత కొవిడ్ వచ్చింది. ప్రజా రవాణా స్తంభించిపోయే పరిస్థితి. మళ్లీ ఎల్ అండ్ టీ వారు కంగారు పడ్డారు. వడ్డీ లేని రుణం ఇస్తామని చెప్పి.. 2070 దాకా నడపాలని ధైర్యం చెప్పి ప్రభుత్వం నుంచి సాఫ్ట్ లోన్ కింద రూ. 900 కోట్లు కేబినెట్ అనుమతితో ఇచ్చాం. ఎల్ అండ్ టీ ముందుకు పోయింది. పీక్ అవర్స్‌లో సరిపోవట్లేదు కోచ్‌లో పెంచండి అని అడిగారు. అందుకు అనుగుణంగా కోచ్‌లు కూడా పెంచామని కేటీఆర్ తెలిపారు. 69 కిలోమీటర్లు మెట్రోను పూర్తి చేశాం పాతబస్తీ మినహా. హైటెక్ సిటీ ఆవాస హోటల్ వద్దకే మెట్రో ఉంటే.. ఐటీ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని దాన్ని రహేజా మైండ్ స్పేస్ వరకు పొడిగించాం. అర్థవంతంగా, ఆలోచనతో మెట్రోను పూర్తి చేశాం. రెండో అతిపెద్ద మెట్రో నెట్ వర్క్ దేశంలో రెండో అతిపెద్ద వ్యవస్థ మేం దిగిపోయ నాడు. ఇంకో పని చేశాం. దిగపోయే ఆరు నెలల ముందు.. మెట్రో నగరాల్లో ఎయిర్‌పోర్టుకు మెట్రో ఉందని ఆలోచన చేసి.. మైండ్ స్పేస్ నుంచి శంషాబాద్‌కు ఓఆర్ఆర్ వెంట టెండర్ పూర్తి చేశాం. శంకుస్థాపనం చేశాం. ఎల్ అండ్ టీ టెండర్ దక్కించుకుంది.. పనులు ప్రారంభించడమే మిగిలి ఉండే. ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు కారిడార్‌కు స్థలం సేకరించి పెట్టారు వైఎస్సార్. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని.. శంషాబాద్ వరకు ఎయిర్‌పోర్టు మెట్రో కోసం ప్రయత్నం చేశాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రజా రవాణా మెరుగుపరచాలనుకున్నాం. శంషాబాద్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఇక్కడికి వచ్చి పని చేసుకునేందుకు ఆలోచన చేశాం.. 37 కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు మెట్రోకు బీఆర్ఎస్ ప్రభుత్వం అంకురార్పణ చేసింది అని కేటీఆర్ గుర్తు చేశారు. 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు కేసీఆర్ కేబినెట్ పచ్చజెండా ఊపింది. 160 కిలోమీటర్లు ఓఆర్ఆర్ చుట్టూ, ఇక మిగతాది భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ దాకా కేబినెట్ ఆమోదం ఇచ్చాం. దశల వారీగా చేస్తామని చెప్పాం. ప్రజా రవాణాకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. మెట్రోను కాపాడుకుంటూ, విస్తరణకు ఏర్పాట్లు చేసుకుంటూ.. సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోయాం. ఈ ప్రభుత్వం వచ్చి రాగానే మొదట్టమొదటి నిర్ణయం.. ఎయిర్ పోర్టు మెట్రోను అనాలోచితంగా రద్దు చేశారు. ఈ పాటికి అయిపోయేది.. రెండేండ్లు దాని టర్మ్. కేటీఆర్ భూములు ఉన్నాయట అని పిచ్చి ఆలోచనలతో ఎల్ అండ్ టీకి దెబ్బ కొట్టారు. వాళ్లను వెళ్లగొట్టారు. అక్కడ్నుంచి రేవంత్ రెడ్డికి ఎల్ అండ్ టీకి పంచాయతీ మొదలైంది అని కేటీఆర్ గుర్తు చేశారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని విభాగాలను అప్రమత్తం చేయాలని సీఎస్‌కు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పనులు

-మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.27,630 వరకు ఆదాయం కలుగుతుంది. బేస్‌మెంట్ పనులకు 40 రోజులు, స్లాబ్ పనులకు 50 రోజులు ఉండేలా పనుల స్పష్టంగా నిర్ణయించారు. ఎంపీడీవోలు ముందుగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆ జాబితాను గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు పంపాలి. ఉపాధి పనులు పూర్తయ్యాకనే ఇతర పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ పురోగతిని పూర్తిగా పర్యవేక్షించేందుకు మూడు దశల్లో ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. ప్రారంభ దశలో, మధ్య దశలో, పూర్తి అయిన తర్వాత ఫొటోలతో పాటు లబ్ధిదారుల ఫొటో కూడా ఉండాలి. పనులు పూర్తయిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ధృవీకరిస్తే మాత్రమే చెల్లింపులు జరుగుతాయి.

చెల్లింపుల వివరాలు, లబ్ధిదారుల జాబితాను పంచాయతీ నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి. అంతేకాకుండా.. ప్రత్యేక రిజిస్టర్ రెడీ చేసి సామాజిక తనిఖీల సమయంలో అందుబాటులో ఉంచాలి. ఈ నిర్ణయం వల్ల కూలీలకు పనులు లభిస్తాయి. జాబ్‌కార్డు కలిగిన లబ్ధిదారులు డబుల్ ప్రయోజనం పొందుతారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ప్రధాన పదార్థాలైన సిమెంట్, స్టీల్ జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. గతంలో జీఎస్టీ 28% ఉండగా.. ప్రస్తుతం 18%కు తగ్గించారు. ఈ నిర్ణయం వల్ల నిర్మాణ ఖర్చు బాగా తగ్గి, లబ్ధిదారులపై పడే ఆర్థిక భారం తగ్గనుంది. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడం, సిమెంట్–స్టీల్ పన్ను తగ్గించడం వంటి చర్యలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే కాకుండా లబ్ధిదారులకు ఊరట దక్కనుంది.

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో విడుదల చేసింది. జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. బీసీ కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేను అనుసరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించింది. నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్‌పీటీసీలు, జెడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారును పంచాయతీరాజ్ కమిషనర్, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలను జిల్లా కలెక్టర్లు, మండలాల్లో ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014–16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హయంలోనే జరిగినట్టు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు...?




**హైదరాబాద్ :** రాజకీయాలలో శాశ్వతంగా కొనసాగే స్నేహితులు.. శాశ్వతంగా కత్తులు దూసుకునే శత్రువులు ఉండరు అంటారు. ఈ వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ విషయంలో నిజం అయ్యాయేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అదేవిధంగా ఉన్నాయని వారు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. గులాబి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాంతంలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీపై మేడిగడ్డ తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మేడిగడ్డ లోని రెండు పిల్లర్లు కుంగిపోయిన తర్వాత తెలంగాణ రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. అప్పటిదాకా పై చేయిగా ఉన్న గులాబీ పార్టీ తగ్గిపోవడం మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో విచారణకు ఆదేశించింది.. పీసీ ఘోష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందించింది. అందులో కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తావించింది. అయితే ఇక్కడే తెలివిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును తేల్చాలని సిబిఐని కోరారు. రేవంత్ సిబిఐ ని కోరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అడుగుపెట్టలేదు. దీనిపై రేవంత్ ఆరోపణలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ జరపకుండా అడ్డు తగులుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణలు చేసినప్పటికీ వాటి గులాబీ పార్టీ.. ఇటు కమలం పార్టీ నాయకులు ఖండించలేదు. ఈ పరిణామం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య పరస్పర అవగాహన ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు గులాబీ పార్టీ కూడా వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రేవంత్ లాలూచీపడ్డారని.. తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఈ ఆరోపణలను అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు టిడిపి నాయకులు ఖండించకపోవడం గమనార్హం. ఇటు రెండు పార్టీలు.. అటు రెండు పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్న నేపథ్యంలో కుమ్మక్కు అనే పదం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ధ్వనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కేసీఆర్‌ను కడిగిపారేసిన కాగ్

**హైదరాబాద్ :** కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమసర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల




కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్తకు నిదర్శనం.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి.కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. తొమ్మిదేళ్లలో విద్యపై కేవలం రూ.2,550 కోట్లు ఖర్చు చేయగా, వైద్య రంగంలో సంవత్సరానికి రూ.700 కోట్లు కూడా కేటాయించలేదు. తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు కొత్త పాఠశాలలు, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణంలో భారీ పెట్టుబడులు పెట్టాయి, కానీ తెలంగాణ వెనుకబడిపోయింది. గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించే ప్రయత్నం కూడా గాలికొదిలేశా రు. తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులపై దృష్టి సన్నగిల్లింది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా ఉద్యోగాలు సృష్టించాయి, కానీ తెలంగాణలో నిజాం సుగర్స్, రేయాన్స్ వంటి సంస్థలు దుర్వినియోగంతో కుదేలయ్యాయి. ఇక రవాణా రంగంలో కేవలం రూ.19,948 కోట్లు ఖర్చు చేశారు, ఇది ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి భవిష్యత్తు ఉపయోగకరమైన మౌలిక వసతులపై పెట్టుబడులు గణనీయంగా తగ్గాయి.మిషన్ భగీరథ కింద రూ.38 వేల కోట్లు, హౌసింగ్ కోసం రూ.13 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చూపించినా, ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గొప్పలు చెప్పినా, అమలు నిరాశాజనకంగా సాగింది. ఇలాంటి పథకాలు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయి. విద్యుత్ రంగంలో రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పినా, అదనపు విద్యుత్ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది. పవర్ ప్రాజెక్టులు, కారిడార్‌లు వంటివి పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు.కేసీఆర్ పాలన తెలంగాణను ఆర్థిక గందరగోళంలోకి నెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అతిగా దృష్టి సారించడం, విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా వంటి కీలక రంగాలను నిర్లక్ష్యం చేయడం, అప్పుల భారంతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టడం తదితర అంశాలను కాంగ్ స్పంగా వెల్లడించింది. తెలంగాణ స్వప్నం ఆర్థిక అస్తవ్యస్తతలో చిక్కుకున్న ఈ దశాబ్దం, రాష్ట్రానికి ఒక హెచ్చరికగా నిలిచింది. ఈ లోపాలను సరిదిద్దుకుని, ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగడం ఇప్పుడు తెలంగాణకు ఉన్న అతిపెద్ద సవాల్.

## సంపాదకీయం

# ప్రాచీన చారిత్రక సాక్ష్యాల ఆత్మఘోష

అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమై యున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్ట మొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజా ప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై “బుద్ధం శరణం గచ్ఛామి” అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా “దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా”, “జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం”గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం “నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు”, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల “ముచిలింద నాగం” బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. “కాలచక్ర నిర్వహణ”కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరో వైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించు కోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజు లకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన “మహా తలవర, మహా సేనాధిపతిపతిస” అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శు ంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో “రజోగోబదస, రజో సమగోపస” అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో “రజో శాతవాహ , రజో సాతకంనిస” అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన



క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటప ముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాల యంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు.

# పర్యావరణం ఆరోగ్యానికి ప్రాణం

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపు కుంటారు. 1991లో అంతర్జాతీయ పర్యావరణ ఆరోగ్య సమాఖ్య ప్రారంభించిన ఈ దినోత్సవం మానవ ఆరోగ్యం ప్రకృతితో ఎంత బలమైన అనుబంధం కలిగి ఉందో గుర్తు చేసే మహత్తర సందర్భం. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం, నిపుణుల కృషిని గుర్తించడం మాత్రమే కాక, రాబోయే తరాల భవిష్యత్తు సుస్థిరతకై పిలుపు నివ్వడమే ఈ దినోత్సవం ఉద్దేశం. మనిషి పుట్టుకతోనే ప్రకృతితో విడదీయరాని బంధం కలిగి ఉన్నాడు. వేదాలలోనే “మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః” అని భూమిని తల్లి అని ఆరాధించారు. నదీ తీరాలపై సంస్కృతి వికాసం, వర్షాధార పంటల సాగు, అరణ్యాలలో తపస్సులు ఇవన్నీ ప్రకృతి-మనిషి అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పురాణాల్లో గంగ, యమున, సరస్వతీ నదులను పుణ్య నదులుగా స్మరించారు. “వృక్షో రక్షతి రక్షితః” అని చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని వృక్షారాధనలో చెప్పారు. నాగపూజ, వన దేవతారాధన, గిరిదేవత పూజుఇవన్నీ ప్రకృతిని పవిత్రంగా భావించిన భారతీయ సంప్రదాయాలకు నిదర్శనం.కానీ ఆధునిక యుగంలో పరిశ్రమల పొగ, వాహనాల కాలుష్యం, రసాయనాల అధిక వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాలుఇవి మనిషి-ప్రకృతి బంధాన్ని క్షీణింప జేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం గాలి కాలుష్యం వల్ల దాదాపు 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత దేశంలోనే 2019లో సుమారు 17 లక్షల మంది గాలి కాలుష్యం కారణంగా మృతిచెందారు. 2023లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం దేశంలోని 131 నగరాల్లో 90 నగరాలు గాలి నాణ్యత ప్రమాణాలను మించాయి. నీటి కాలుష్యం పరిస్థితి కూడా తీవ్రంగానే ఉంది. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ గంగానదిలో మూడువేల మిలియన్ లీటర్ల మలిన జలాలు చేరుతున్నాయి. ఈ సమస్యలు కేవలం గణాంకాలకే పరిమితం కావు. వేసవిలో ఉష్ణోగ్రతలు భరించలేనంత పెరగడం, వర్షపాతం అసమానంగా కురవడం, వరదలు-కరువులు అధికమవడయ ఇవి మనం ఎదుర్కొంటున్న వాస్తవాలు. భారత వాతావరణ విభాగం గణాంకాల ప్రకారం 1901 నుండి 2020 వరకు దేశ సగటు ఉష్ణోగ్రత 0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. చిన్న సంఖ్యలా కనిపించినా, దీని ప్రభావం ఆహారోత్పత్తి, నీటి లభ్యత, ప్రజారోగ్యంపై తీవ్రంగా పడుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. 1973లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమం చెట్ల నరికివేతను అడ్డుకుని అడవులను రక్షించడంలో మహిళల శక్తిని ప్రపంచానికి చూపించింది. 1985లో ప్రారంభమైన నర్మదా బచావో ఆందోళన నదులపై నిర్మితమవుతున్న పెద్ద అణకట్టల వల్ల నిరాశ్రయులవుతున్న ప్రజల సమస్యలను ప్రపంచ దృష్టికి తీసుకు వెళ్ళింది. ఈ ఉద్యమాలు పర్యావరణ పరిరక్షణ ఎంత ముఖ్యమో చాటి చెప్పాయి. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతిసారి ఒక అంశాన్ని ముందుకు తెస్తుంది. గతంలో “వాతావరణ మార్పుల సవాళ్లు,” “ఆహార భద్రత,” “వ్యాధుల నివారణలో పర్యావరణ పాత్ర” వంటి అంశాలు చర్చకు వచ్చాయి. 2024లో “ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే శక్తివంతమైన సమాజాల నిర్మాణం” అనే అంశంపై దృష్టి సారించారు. 2025లో అయితే “శుభ్రమైన గాలి - ఆరోగ్యవంతమైన జీవితం” అనే నినాదాన్ని ఎంచుకున్నారు. గణాంకాల ప్రకారం శుభ్రమైన గాలి అందరికీ లభిస్తే సగటు మానవ జీవితకాలం 2.2 సంవత్సరాలు పెరుగుతుంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడం కోసం వ్యక్తిగత, సామాజిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కృషి అవసరం. వ్యక్తిగతంగా చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అలవాట్లు పెద్ద మార్పుకు దోహదం చేస్తాయి. సామాజికంగా పరిశ్రమలపై కఠిన నియంత్రణలు, వ్యర్థాల పునర్వినియోగం, పునరుత్పాదక శక్తి వినియోగం అవసరం. జాతీయ స్థాయిలో చట్టాల కఠిన అమలు కావాలి. అంతర్జాతీయ స్థాయిలో వాతావరణ మార్పులు, అంటువ్యాధుల వ్యాప్తి వంటి సమస్యలపై దేశాలు కలసికట్టుగా పని చేయాలి. 2015లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన స్థిరాభివృద్ధి లక్ష్యాలు కూడా ఇదే దిశగా మార్గదర్శనం చేస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ఇచ్చే సందేశం స్పష్టమేప్రకృతి రక్షణే ప్రజారోగ్యం. పర్యావరణం క్షీణిస్తే మన ఆరోగ్యం క్షీణిస్తుంది. ప్రకృతిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించడం. ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, ప్రతి దేశం ఈ బాధ్యతను గుర్తించి కృషి చేస్తేనే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన ప్రపంచాన్ని మనం సృష్టించ గలుగుతాం.

# పోస్ట్ ఆఫీస్ సేవలు ఉపయోగించుకోవాలి





**అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. లోక కళ్యాణ్ మేళా లో భాగంగా శుక్ర వారం మెప్మా ఆద్వర్యంలో వీధి వ్యాపారులకు డిజిటల్ లావా దేవీల నిమిత్తం పోస్ట్ ఆఫీస్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ లను ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతా లావా దేవీలతో క్యాష్ బ్యాక్ ప్రయోజనాలను కూడా వీధి వ్యాపారులు పొందవచ్చని అన్నారు. పి ఎం విశ్వ కర్మ, పి ఎం స్వనిధి , పి ఎం జె బి వై తదితర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందడానికి పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉపయోగపడుతుందని అన్నారు. పోస్టల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతా తో దేశం లోని ఏ పోస్ట్ ఆఫీస్ కు వెళ్లయినా వేలిముద్ర ఆదారంగా డబ్బులు డ్రా చేసుకోవచ్చని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓ టి పి లు ఇతరులకు షేర్ చేయవద్దని ఎ పి కె లింక్ ఫైల్స్ తెరవ కూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక సి ఓ లు శ్వేత ఊర్మిళ శమంత ప్రియ దర్శిని పోస్టల్ అధికారి భావన పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## చిమనగుంటపల్లిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ -వనపర్తి** అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని పురస్కరించుకుని చిమనగుంటపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి వనపర్తి జిల్లా బిజెపి కార్యదర్శి పెద్దిరాజు నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. తరువాత ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకతవకలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై పంచాయతీ కార్యదర్శితో పెద్దిరాజు చర్చించారు.

# మహాలక్ష్మిగా 11లక్షల రూపాయలతో దుర్గామాత అవతారం





**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జూలూరి రమేష్ బాబు దంపతులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ పరిధిలో శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారు ఐదవ రోజు శుక్రవారం అష్టలక్ష్మిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ, సుమారు 11 లక్షల రూపాయల నగదుతో మూడు రోజులపాటు శ్రమించి ఎనిమిది అవతారాల్లో అమ్మవారిని అష్టలక్ష్మిగా అలంకరణ చేశారు గత 37 సంవత్సరాల నుండి దుర్గామాత అమ్మవారిని నిర్వహిస్తున్నాము అన్నారు.ఇక్కడికి వచ్చే భక్తులకు నిత్య అన్న ప్రసాదంతో ఉదయం రాత్రి అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నాము అని ఆయన అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి ఇష్టమైన రోజు శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజకు హాజరై తమ భక్తిని చాటుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో, నవరాత్రుల కమిటీ అధ్యక్షులు గద్దె రవికుమార్,వాస శేఖర్, కల్వ రమేష్, సంబు ముత్యాలు, పాపిశెట్టి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పీడిత ప్రజలకు ధైర్యం నింపిన యోధురాలు ఐలమ్మ

**కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు**



**అగ్నిధార న్యూస్ వనపర్తి** వనపర్తి పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎమ్మెల్యే ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకురాలు కల్పన, శ్రీనివాస్ గౌడ్, బాశెట్టి శ్రీనివాసులు, ప్రవీణ్, తిరుమల్ తదితర నాయకులు పాల్గొని ఆమె త్యాగ స్ఫూర్తిని స్మరించారు.అదేవిధంగా టిఆర్ఎస్ కార్యకర్తలు నిరంజన్ రెడ్డి స్వగృహంలో, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ సమక్షంలో, నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, పీడిత ప్రజలకు ధైర్యం నింపిన పోరాట యోధురాలని కొనియాడారు. జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఐలమ్మ ఔన్నత్యాన్ని ప్రస్తావిస్తూ, ఆమె చూపిన పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## వెల్దండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాల వేసిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరిముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ఎక్కువ పౌరుషం అస్తిత్వానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి రవి, రేవల్లి బాలస్వామి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, రేవల్లి రాఘవేందర్, రేవల్లి శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లేష్, సత్యం, మస్తాన్, బిక్షపతి, దర్గయ్య, రమేష్, సాయి, కృష్ణయ్య, జంగయ్య, రాజు, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు

# నవరాత్రోత్సవం భక్తజన నిరాజనం కరుణించమ్మ మహాలక్ష్మి దేవమ్మ

**అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు అమ్మవారు. విభిన్న రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. కడ్తాల్ కు చెందిన శ్రీ దుర్గా మాత మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ దంపతులు గంప వంశిక వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అమ్మవారు. మహాలక్ష్మి గా దర్శనమిచ్చారు. గంప రాజేశ్వర్, విశ్వనాథం గుప్తా లు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, దుర్గామాత శక్తి స్వరూపిణి అని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేర్చే తల్లి అని ఆయన అన్నారు. నవరాత్రోత్సవం భక్తజన నిరాజనం తో అమ్మవారిని మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం ప్రగాఢ నమ్మకంతో అమ్మవారిని కొలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ, దుర్గామాత మిత్రమండలి అధ్యక్షుడు ధోనాదుల మహేష్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రైతు నాయకులు జగదీష్, నరసింహ, బిఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి అంజి, సిద్ది గారి సురేష్, కొప్పు కృష్ణ, గూడూరు పెంటారెడ్డి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, సన్నీ గౌడ్, దుర్గామాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ఉదయం 10:00 గంటలకు వంగూర్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో టాస్క్ సి ఓ ఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం 2:00 గంటలకు కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలకు హాజరుకానున్నారు.

## కల్వకుర్తి సబ్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కోట్ల వెంకటరమణ

**సన్మానించిన ముదిరాజు సంఘం సభ్యులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని కె.వి.రమణ అడ్వకేట్ నివాసంలో ముదిరాజ్ సేవకుల సంఘం తరపున కల్వకుర్తి సబ్ కోర్టు పిపిగా నియమితులైన సందర్భంగా కుల సంఘం తరపున శాలువ , పూల మాలతో సన్మానించడం జరిగింది. కెవి రమణ అడ్వకేట్ గా మరియు నోటరీగా 26 సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తి మూడు సంవత్సరాల పాటు పీపీగా కొనసాగడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం సభ్యులు రాజు, రామకృష్ణ, సుధాకర్, విజయ భాస్కర్, శ్రీను సురేష్,శివ ప్రసాద్,రమేష్, గణేష్,సాయి,రంగ, జనార్ధన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం భారీ వర్షాలు

**అగ్నిధార న్యూస్-వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా మధ్యాహ్నం తరువాత పలు మండలాల్లో వర్షం ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో రహదారులపై నీరు నిల్వగా, పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జిల్లా కేంద్రంతో పాటు పెబ్బేరు, కొత్తకోట, అమరచింత, గోపాల్పేట, మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. వర్షంతో చెరువులు, వాగులు నిండిపోతుండగా, రైతులు కొందరు కొందరుఆనందం వ్యక్తం చేశారు. అయితే వర్షానికి రహదారి రవాణాకు కొంత అంతరాయం కలిగింది. విద్యుత్ సరఫరా కూడా కొన్ని చోట్ల నిలిచిపోయింది. వాతావరణ శాఖ తాజా హెచ్చరిక ప్రకారం వనపర్తి జిల్లా సహా మహబూబ్ నగర్, నాగర్కర్నూల్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వచ్చే రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పనులు తప్ప బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించినట్టు సమాచారం.



## అన్నపూర్ణాదేవి అర్ధనారీశ్వరిగా దుర్గమ్మ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు దుర్గమ్మ అన్నపూర్ణాదేవి అర్ధనారీశ్వరీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు అర్చకులు స్తోత్రలు పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

# నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం





**విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామ పంచాయతీలో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొని విగ్రహా ఆవిష్కరణ చేసి ఆమె పోరాట చరిత్రను స్మరించుకున్నారు. అనంతరం రజక సంఘం నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి పూజలో పాల్గొని గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవితేజ, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు, బీ ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు లాలయ్య గౌడ్, ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు పత్య నాయక్, శ్రీకాంత్ యాదవ్, రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, పర్వతాలు, శివ, మహేష్, యాదయ్య, మహేందర్, శ్రీను, రవి, తరుణ్, రాములు ,కాటం వెంకయ్య, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ మిస్కిన్ అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా మజురైన చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు స్థానిక నాయకులు సహకారం ద్వారా మంజూరైన చెక్కును మొహమ్మద్ మిస్కిన్ కి అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇటీవల దురదృష్టావతు ఏదో రకంగా అనారోగ్యం



పాలైన పేదలకు సిఎంఆర్ఎఫ్ డబ్బులు చేయుతనిస్తుందని అన్నారు. పార్టీ నాయకత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో నిలబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, వేణుపంతులు, లకుపతి నాయక్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, యాదయ్య, కృష్ణ, కమల్, సందీప్, పండు, మహేష్, శ్రీకాంత్, రమేష్ మరియు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగులు ఉద్యోగ రంగాన్ని ఎంచుకోవడం అభినందనీయం





**నియామక పత్రాలను అందజేసిన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదు మాసబ్ ట్యాంక్‌లోనీ తెలంగాణ టాస్క్ అకాడమీ స్కిల్ నాలెడ్జ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏం ఎన్ సి లో విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసే విధానం ప్రధానంగా ఈ డబుల్కేటగిరి విద్యార్థులు నిరుపేద వెనకబడిన తరగతుల కుటుంబాల యువతకు ప్రాధాన్యతనిస్తు కొనసాగుతుందని,ఈ ప్రక్రియలో విద్యార్థులకు ముందుగా ఒక నెలపాటు ఇంటెన్సివ్ ట్రైనింగ్ తర్వాత,ప్రాక్టికల్ పనితీరు మరియు ఇంటర్వ్యూ ఫలితాల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలియజేశారు,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా కష్టపడి నేర్చుకుంటే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని నిరూపిస్తున్నారని తెలుపుతూ, ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థుల వార్షిక ఆదాయం సుమారు 6 లక్షలు ఉంటుందని, ఎం ఎన్ సి ఈ కంపెనీలో గతేడాది 62 మందికి పైగా విద్యార్థులకు టాస్క్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారితో పాటు ఈ సంవత్సరం మరో 5 మంది విద్యార్థులు కూడా ఎంపికై నియామక పత్రాలు అందుకున్నారని తెలియజేశారు. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు మంచి వార్షిక ఆదాయంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తు వారికి వారి కుటుంబాలకు ఆనందంతో పాటు ఆర్థిక భరోసానిస్తున్న ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు తమ నియామక పత్రాలను స్వీకరిస్తూ,టాస్క్ సి ఓ ఓ బృందానికి మరియు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు టాస్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్య తండా కు చెందిన పత్లవత్ శ్రీను నాయక్ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీను నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపి నాయక్, నాయకులు వినోద్ కుమార్, గోవింద్. తదితరులు పాల్గొన్నారు.



## మార్చాల గ్రామంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట తెగువను ప్రపంచానికి చాటిన నిప్పుకనిక మన వీర వనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, రజక సంఘం సభ్యులు తాంద్ర తిరుపతి, మార్చాలా ఆంజనేయులు, మార్చాల శ్రీనివాసులు, మోటపురం సై లాబ్, ఆంజనేయులు, యాదగిరి, శ్రీను, ఆంజనేయులు, అంజి, సాయిరాం, పవన్, సాయి, చరణ్, తదితరులు పాల్గొనారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం




**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 26** శుక్రవారం శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కు హాజరైన (ఎక్స్ హెచ్ ఓ డి) - 1 సి ఎస్ పి పైడిశ్వర్ వర్క్ షాప్ ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రెటరీ " కర్క శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ నాయకులు "ఎండి అక్రం"పెంచాల తిరుపతి" పోషం" బ్రాంచి కమిటీ ఇతర నాయకులు ఉద్యోగుల అమ్మవారి కి పూజలు చేసి-తీర్థ ప్రసాదు లు స్వీకరిచారు

## కార్మికులందరికీ ముందస్తు గా దసరా పండుగ శుభాకాంక్షలు.

ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 26**శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అమ్మ వారిని దర్శనం చేసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఈ సందర్భంగా అమ్మ వారి దీవెనలు సింగరేణి పై కార్మిక వర్గం వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆయన కోరుకోవడం జరిగింది. అదే విధంగా ముందస్తుగా కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి, రాజిరెడ్డి భక్తి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన బోనాల ఊరేగింపు లో పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 25** శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 11వ ఇంక్లైన్ లో జరిగిన బోనాల ఊరేగింపు లో పాల్గొన్న ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య . దుర్గా మాత ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అమ్మ వారి ని దర్శించుకొని కార్మికుల కు ముందస్తు గా దసర పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అమ్మ వారి దీవెనలు సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, ఎం.చక్రపాణి, బాలక్రిష్ణ, రియాజొద్దీన్, రంజిత్, కీర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం 27 సెప్టెంబర్ 2025
http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# కార్మికులు ఇచ్చిన మద్దతుతో కార్మిక సంఘాల ఐక్యత తో కుదిరిన పి ఎల్ ఆర్ బోనస్ ఒప్పందం- సి ఐ టీ యూ


**లాభాల వాట సర్కులర్ ను విడుదల చేసి వెంటనే కార్మికుల ఖాతాలో వేయాలి**





**అగ్నిధార : గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 26** బొగ్గు గని కార్మికులకు ఈ సంవత్సరం లక్ష మూడు వేల రూపాయల వార్షిక బోనస్ అందుతుందని సీఐటీయూ నాయకులు మరియు స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు డి.డి. రామానందన్ తెలిపారు, కోల్ ఇండియాలో 2024- 2025 సంవత్సరం వచ్చిన లాభాలపై సెప్టెంబర్ 25 న, బోనస్‌లపై చర్చించడానికి స్టాండర్డైజేషన్ కమిటీ కోల్కతా లో సమావేశమైంది, చాలా చర్చల తర్వాత, చివరకు లక్ష మూడు వేల రూపాయల బోనస్‌ను నిర్ణయించడం జరిగింది, కోల్ ఇండియాలో దుర్గా పూజకు ముందు బోనస్ చెల్లించడం ఆనవాయితిని జాతీయ కార్మిక సంఘాలుగా నిలబెట్టుకున్నామని గత సంవత్సరం కంటే పెరుగుదల రూ.8,750/- రూపాయలు, ఉండగా ఈ సంవత్సరం, పెరుగుదల రూ.9,250/- రూపాయలుకు పెంచుకోవడం జరిగిందని, మొదట ప్రధాన కార్యదర్శి, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు డి.డి.రామనందన్ సంస్థ డివిడెంట్ లో సగం రూపాయలను బోనస్ గా అందించాలని డిమాండ్ చేయగా మిగిలిన అన్ని సంఘాలు ఒప్పుకోవడం జరిగిందని ఆ తర్వాత స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశంలో యూనియన్లు 1.50 లక్షల రూపాయలు డిమాండ్ చేయడం సమావేశాన్ని బహిష్కరించి బయటికి రాగా యాజమాన్యం అభ్యర్థన మేరకు మళ్ళీ అర్ధరాత్రి సమావేశాలకు హాజరు కావడం జరిగిందని చివరికి, లక్షా మూడు వేల రూపాయలపై ఒక ఒప్పందం కుదిరింది. 26.09.2025 న కోల్ ఇండియా కార్మికులకు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మికులు ఒకరోజు సమ్మెను విజయవంతం చేస్తూ కార్మిక సంఘాలకు చేకూర్చిన బలం వలన ఈరోజు కార్మిక సంఘాలు ఐక్యతతో మేనేజ్మెంట్ పై ఒత్తిడి తెచ్చి బోనస్ ను సాధించి కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కావున ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నామని 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు చేసిన ప్రతీ కార్మికుడు యొక్క ఈ బోనస్ కు అర్హుడుగా ఉంటారని సిఐటియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు (జేబీసీసీఐ) ద్వారా ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సభ్యులు కుంట ప్రవీణ్ కుమార్ కార్మికులకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వము అతిపెద్ద మీటింగ్ పెట్టి ప్రకటించినటువంటి సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల వాటాతో కార్మికులు అసంతృప్తితో ఉన్నారని లాభాల వాటా విషయంలో పునరాలోచించాలని లేదా కాలయాపన చేయకుండా సర్క్యులర్ ను వెంటనే విడుదల చేసి తేదీ: 29-09-2025 లోపు కార్మికుల ఖాతాలో వేయాలని, అన్ని కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు దసరా సెలవు మార్పుపై యాజమాన్యం స్పందించాలని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)గా డిమాండ్ చేస్తున్నాము.

## 2026 నుంచి డిజిటల్ చెల్లింపుల్లో కొత్త నిబంధనలు



డిజిటల్ చెల్లింపులకు సంబం ధించి భారతీయ రిజర్వ్ బ్యాం క్(ఆర్‌బీఐ) కొత్త నియమాలు తీసుకురానుంది. డిజిటల్ లా వాదేవీల్లో ఎస్సెమ్మెస్ ఆధారిత ఓటీపీతో పాటు అదనంగా అథెంటికేషన్ ప్రక్రియ ఉం టుంది .ఇవి వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆర్‌బీఐ గురువారం ప్రకటించింది. ఈ నిబంధనల్లో భాగంగా ఎస్సెమ్మెస్ ఆధారిత వన్-టైమ్ పాస్‌వర్డ్‌కు మించి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ)ని అమలు చేసేందుకు అవసరమైన మార్గాలను అనుమతించను న్నారు. ప్రస్తుతం ఓటీపీ వ్యవస్థ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ.. పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ప్రత్యామ్నాయ అథెంటికేషన్ వ్యవస్థ ఉండాలని ఆర్‌బీఐ భావించింది. ఇదే సమయంలో అదనపు అథెంటికేషన్ ప్రక్రియను యాక్టివేట్ చేయడానికి తప్పనిసరిగా కస్టమర్ అనుమతి తీసుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కార్డుతో చేసే లావాదేవీలు మినహాయించి ఇతర డిజిటల్ చెల్లింపులన్నీ అథెంటికేషన్‌ను ఖచ్చితంగా ఉపయోగించాల్సి ఉంటుంది.. ఆర్‌బీఐ వివరాల ప్రకారం.. ఏదైనా నిర్దిష్ట మినహాయింపు ఉన్న వాటికి కాకుండా, అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులకు కనీసం రెండు వేర్వేరు అథెంటికేషన్ అవసరం ఉంటుంది. అందులో ఒకటి డైనమిక్‌గా ఉండాలి, అంటే, లావాదేవీ సమయంలో ఎంటర్ చేసే ఫ్యాక్టర్‌ను ఒకసారి మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. దీన్ని మళ్లీ ఉపయోగిం చకూడదు. ఒకే ఫ్యాక్టర్‌ను మళ్లీ మళ్లీ ఉపయోగించే విధానాన్ని అనుమతి ఉండదు.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్ న్యూస్


బీఎస్ఎన్ఎల్ తమ వినియోగదారుల కోసం తక్కువ ధరకే ఎక్కువ లాభం చేకూరేలా సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్ తీసుకువ చ్చింది. ప్రస్తుతం వినియో గదారులు అధిక ఛార్జీల తో ఇబ్బందిపడు తుండ టంతో వారిని ఆకర్షించేం దుకు రూ.485 ప్లాన్ ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్నట్లయితే ప్రతిరోజు 2జీబీ హైస్పీడ్ డేటా వస్తుంది. అంతేకాకుండా అపరిమితమైన లోకల్ మరియు ఎస్టీడీ వాయిస్ కాల్స్ మాట్లాడుకునే అవకాశం ఉంటుంది. అదే విధంగా ప్రతిరోజు 100 ఎస్ఎమ్ఎస్ లు పంపుకునే అవకాశం ఉంది. ప్రతిరోజు 2జీబీ డేటా ఇవ్వడంతో ఇంటర్నెట్ ఎక్కువగా వినియోగించేవారికి కూడా ఈ ప్లాన్ ఎంతగానో ఉపయోగపడనుంది. 2జీబీ డేటా పూర్తైన తరవాత కూడా 40కేబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ పొందవచ్చు. ఇది ప్రాథమిక మెసేజింగ్ యాప్స్ వినియోగించేందుకు ఉపయోగడపడవచ్చు. ఈ ప్లాన్ ను బీఎస్ఎన్ఎల్ అధికారిక వెబ్ సైట్ నుండి చేసుకున్నట్లయి తే మరో 2 శాతం అదనంతగా డిస్కౌంట్ కూడా పొందవ చ్చు. ఇక ఈ ప్లాన్ గడువు 72 రోజులుగా కాగా ఇంత తక్కువలో జియో కానీ ఎయిర్ టెల్ లో కానీ ఎలాంటి ప్లాన్స్ అందుబాటులో లేవు. ఒకవేళ ఇంతపెద్దమొత్తంలో రీచార్జ్ చేసుకోలేనట్లతే వారికోసం ఇటీవల ప్రవేశపెట్టిన రూ.199కే మరో ప్లాన్ కూడా ఉంది. దీని వ్యాలిడిటీ 35 రోజులుగా కాగా ఇందులో అన్ లిమిటెడ్ కాలింగ్ తో పాటు 25 జీబీ హైస్పీడ్ డేటా లభిస్తుంది.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగల రు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటం తో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకన్న గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నారాయణ, గ్రామ గౌరవ అధ్యక్షుడు రాములు, శీనయ్య,బాల్ రాజ్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నబాద్ వెంకటయ్య, వెంకట్ రాములు, మన్సూర్ పల్లి శ్రీనివాస్ కేశవులు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక

**: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖచ్చితమైన రాబడి కోసం బ్యాంక్ ఎఫ్‌డిలు.. ప్రైవేట్ బ్యాంకుల నుండి అదనపు వడ్డీని పొందండి!

చాలామంది పెట్టుబడిదారులు, పెట్టుబడి పథకాల విస్తృత శ్రేణి అందుబాటులో ఉన్నప్పటికీ, బ్యాంక్ డిపాజిట్‌లు అందించే భద్రత కారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను ఇష్టపడతారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు 0.5% నుండి 1% వరకు అదనపు వడ్డీ రేట్లను అందిస్తున్నాయి, ఇది రిస్క్-విముఖత కలిగిన పెట్టుబడిదారులకు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లకు మరియు గ్రామీణ ప్రాంతాలలోని వారికి ఆకర్షణీయమైన ఎంపికగా నిలుస్తుంది.తప్పనిసరిగా స్థిరమైన మరియు హామీతో కూడిన రాబడిని కోరుకునే వారికి, బ్యాంక్ ఎఫ్‌డిలు ఆదర్శవంతమైన పెట్టుబడి మార్గాన్ని అందిస్తాయి. సీనియర్ సిటిజన్‌లు మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, తరచుగా సురక్షితమైన పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తారు, ఇప్పటికీ బ్యాంక్ ఎఫ్‌డిలను తమ ప్రాథమిక ఎంపికగా చూస్తారు. మార్కెట్ అస్థిరత నుండి మూలధనాన్ని రక్షించేటప్పుడు క్రమబద్ధమైన రాబడిని అందించే సామర్థ్యం ఈ ఆదరణకు కారణం. అయితే, ఎఫ్‌డిలో పెట్టుబడి పెట్టే ముందు, అందుబాటులో ఉన్న వివిధ ఎంపికల వడ్డీ రేట్లను సరిపోల్చడం చాలా ముఖ్యం. అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులు 1, 3 మరియు 5 సంవత్సరాల కాలానికి వేర్వేరు వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ రేట్లను సరిపోల్చడం ద్వారా పెట్టుబడిదారులు తమ పెట్టుబడిపై అత్యధిక రాబడిని పొందడానికి సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవచ్చు. సారాంశంలో, బ్యాంక్ లు భద్రత మరియు స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఆచరణీయమైన మరియు నమ్మదగిన పెట్టుబడి సాధనంగా మిగిలి ఉన్నాయి.

## రైతు హక్కుల కోసం చాకలి ఐలమ్మ పోరాటం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** ఈరోజు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో వీరనారి తెలంగాణ ధీర వనిత మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు అన్యాయం ఎక్కడ జరిగిన మనం కలసి కట్టుగా పోరాడాలని. మన హక్కులకై గర్జించాలని అన్నారు. ఆ మహనీయురాలికి ఇవే మా ఘన నివాళులు.. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు సి. రాములు,మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, మాదరి కురువ కృష్ణ, చంద్రశేఖర్, అనంతయ్య గుప్తా,నాగరాజు, రమేష్, శివయ్య,రాములు, ఈశ్వర్, చందు,ఎండీ బాబా, తదితరులు పాల్గొనారు

## ఆలయాల ముందు సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి




**అగ్నిధార:న్యూస్/సెప్టెంబర్ /28** శంకరపట్నం మండలంలోని పెద్దమ్మ దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లపై ఈరోజు ఆలయ చైర్మన్ మరియు పెద్దమనుషలతో సమావేశం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా పెద్దమ్మ దేవాలయంలో భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని సూచించడంతో పాటు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి వాటిని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీలో నివసిస్తున్న అత్యంత పేద కుటుంబానికి చెందిన అగ్గిమల్ల కిష్టయ్య ఒక్కగానొక్క కుమారుడు అగ్గిమల్ల శ్రీనివాస్ అనారోగ్యం తో మరణించిన విషయం నాగారం కారోబార్ సతీష్ మరియు పోట్ల శంకరన్న ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం.2000/- రూపాయలు ఆర్థిక సాయం వారి తండ్రి కి అందజేసారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్ తో పాటు పోట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యువసేన ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు

పాల్గొన్న తహసిల్దార్.



అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవల్లో ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి మాత రూపంలో దర్శనం ఇచ్చారు. ఆ తర్వాత నిత్య పూజ నిర్వహించి, పూజకు వచ్చే మహిళలచే కుంకుమ అర్చన నిర్వహించారు. అలాగే పూజా కార్యక్రమానికి కమాన్ పూర్ఎమ్మార్వో వాసంతి ఆర్ ఐ స్రవంతి వారి ఆఫీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు, భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంజయ్ గాంధీ నగర్ లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



**అగ్ని ధార న్యూస్:,( రామగుండం) :** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సంజయ్ గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రం చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ విజన్ తో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే సంస్కృతి క్రమ శిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ వార్డు అధికారి సాయి ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ కరుణాకర్ మహేందర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అగ్నిధార
http://www.agnidharanews.com

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**జయశంకర్ భూపాలపల్లి :** పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరంఅర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా



నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. 400 నుండి 599 ఎస్ ఎఫ్ ఫ్టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఒక ఇళ్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోతామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తా నని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచిం చారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లోట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన రేవంత్ పంతం..
# నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు. గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరపున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

# ఈడీ చేతికి సృష్టి కేసు

**హైదరాబాద్ :** ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్న పిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది. అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్ర వేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి. సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ ఆధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రా బాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు. సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదే కాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్ చేసి వారి ద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసే వారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసుకొని.. పిల్లలు ఇస్తామని చెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం. ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబ డులుగా పెట్టారు?

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని ఓః గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో
## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక :**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**కమాన్ పూర్ :** రజాకారులను గడగడ లాడించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం అధ్యక్షుడు జంగేపెల్లి వెంకటేశం అన్నారు. కమాన్ పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నైజాం సర్కార్ కు ఎదురోడి పోరాటం చేసిన ఘనత ఐలమ్మదే అని పేర్కొన్నారు. ఐలమ్మ మన కులానికి చెందిన ఆమె ఘనత మరువలైన్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య కనుకయ్య .చిన్న రవి..అజయ్ సారయ్య కొమురయ్య అనిల్ నాగరాజు సాయి సతీష్ తిరుపతి శంకర్ వెంకటేష్ లక్ష్మణ్ మల్లేష్ పెనుగొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి
### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**జయశంకర్ భూపాలపల్లి :** చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## బాంచన్‌నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన చాకలి ఐలమ్మ

**పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు మంత్రి వాకిటి శ్రీహరి ఘన నివాళి**

**హైదరాబాద్ :** బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పులా మలవేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్,మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసురాలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తానుబాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవి....అప్పట్లో ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంఅన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందన్నారు. రాష్ట్రం ఈరోజు ఇలా ఉందంటే అది ఐలమ్మ స్ఫూర్తి ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు...ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్తా మన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com